
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 197 | ఆదివారం 22 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

యలహంక ప్యాలెస్‌కు వెళ్లొద్దు

– షర్మిలను అడ్డుకున్న పోలీసులు

(అంకుశం, బెంగళూరు, నవంబర్ 22):



ఏపీ పీసీసీ అధ్యక్షురాలు, జగన్ సోదరి వైఎస్ షర్మిల ను బెంగళూరు పోలీసులు అడ్డుకున్నారు. తల్లి విజయమ్మ, కుమారుడు, కోడలితో కలిసి బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న షర్మిలతో పోలీసులు చర్చించారు. యలహంక ప్యాలెస్‌కు వెళ్లేందుకు అనుమతి లేదని, కోర్టు ఆదేశాలు పాటించాలని సూచించారు. విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఆమెను యలహంక వెళ్లే రోడ్డులోకి అనుమతించకుండా.. బెంగళూరు నగరంలోకి వెళ్లేలా వాహనాలను దారి మళ్లించారు. దీంతో షర్మిల పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చివరికి ఆమె ఓ ప్రైవేటు హోటల్‌కు బయల్దేరారు. షర్మిల బెంగళూరు వస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు ముందుగానే.. విమానాశ్రయం, యలహంక ప్యాలెస్ వద్ద భారీగా మోహరించారు. పెళ్లి పనుల్లో భాగంగా షర్మిల మూడు రోజుల కిందట యలహంక ప్యాలెస్‌కు వెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆమెను ప్యాలెస్‌లో అడుగుపెట్టకుండా అడ్డుకునేందుకు జగన్ సిలికాన్ బిల్డర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధి భీమిశెట్టి రమేష్‌బాబుతో జగన్ పిటిషన్ వేయించారు. ఈ సంస్థలో 2017 ఫిబ్రవరి 16 వరకు వైఎస్ భారతి డైరెక్టర్‌గా ఉన్నారు. భగవత్ సన్నిధి ఎస్టేట్స్ ఎల్ఎల్‌పీలో రమేష్‌బాబు, భారతి ప్రస్తుతం డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు.

యలహంక ప్యాలెస్‌కు వెళ్లే మార్గంలో మోహరించిన పోలీసులు.

ఆంధ్ర యువ క్రికెటర్లు అభినవ్ వీరారెడ్డిలకు బ్యాట్లు అందజేసిన సానా సతీష్ బాబు

యువ క్రికెటర్లను ప్రోత్సహిస్తాం

సానా సతీష్ బాబు ప్రధాన కార్యదర్శి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్

అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి
విశాఖపట్నం నవంబర్ 22





ఆంధ్రాలో యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ లో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారికి మంచి అవకాశాలు ఇచ్చి అంతర్జాతీయ క్రికెటర్లను జాతీయ క్రీడలను తయారు చేయడమే లక్ష్యంగా ఆంధ్ర క్రికెట్ సంఘం పనిచేస్తుందని సానా సతీష్ బాబు రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అన్నారు ఇటీవల అంతరాష్ట్ర క్రికెట్ పోటీలలో ప్రతిభ చూపిన యువ క్రికెటర్లు అభినవ్ వీరారెడ్డి లకు సీకే నాయుడు అంతర్రాష్ట్రఅండర్ 23 టోర్నమెంట్లో సెంచరీలు సాధించిన క్రికెటర్లకు బ్యాట్లను రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు అందజేశారు విశాఖపట్నంలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం నందు బ్యాట్లను అందజేసిన సానా సతీష్ బాబు యువ క్రికెటర్లను అభినందించారు రాబోవు రోజుల్లో కూడా ఇదే విధంగా ఆడి మంచి ప్రతిభ చూపి ఆంధ్ర క్రికెట్ ప్రతిష్టను పెంచాలని యువ క్రికెటర్లకు సూచించారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాబోవు రోజుల్లో రాష్ట్రస్థాయిలో పోటీలలో సెంచరీలు సాధించిన యువ క్రికెటర్ లందరికీ బ్యాట్స్ ను అందజేయడం జరుగుతుందని సాన సతీష్ బాబు అన్నారు

రేపు మున్సిపల్ తొలి సమావేశాలు

– అదే రోజు డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికలు



(అంకుశం, అమరావతి, నవంబర్ 22):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన మేయర్ లు , చైర్‌పర్సన్లు, వార్డు సభ్యుల తొలి సమావేశాలను 2026 నవంబర్ 23వ తేదీన నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇది వరకే రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల చట్టం, 1994లోని సెక్షన్ 7(1)(ఖ), ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం, 1965లోని సెక్షన్ 20(1)(ఖ) ప్రకారం ఎన్నికైన సభ్యుల పదవీకాలం తొలి సమావేశానికి నిర్ణయించిన తేదీ నుంచి ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం నవంబర్ 23వ తేదీని తొలి సమావేశాల తేదీగా నిర్ణయించారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్లలో తొలి సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో కూడా అదే రోజు తొలి సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో నూతనంగా ఎన్నికైన మేయర్లు ,చైర్‌పర్సన్లు వార్డు సభ్యులతో చట్ట నిబంధనల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అనంతరం కార్పొరేషన్ లలో డిప్యూటీ మేయర్లు, మున్సిపాలిటీ, నగర పంచాయతీలలో వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికల ప్రక్రియను నిర్వహించనున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం 13 మున్సిపల్ కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్లను, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలో వైస్ చైర్‌పర్సన్లను నవంబర్ 23వ తేదీన ఎన్నుకోనున్నారు. చట్ట నిబంధనల ప్రకారం డిప్యూటీ మేయర్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను తొలి సమావేశంలో లేదా తొలి సమావేశం జరిగిన తేదీ నుంచి రెండు వారాల్లోపు నిర్వహించే తదుపరి సమావేశంలో నిర్వహించవచ్చు. ఈ మేరకు సంబంధిత మున్సిపల్ కమిషనర్లు తొలి సమావేశాల నిర్వహణ, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం, డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మరియు ఎన్నికల ప్రాధికార సంస్థ ఆదేశించింది. నవంబర్ 23వ తేదీ నుంచి రాష్ట్రంలోని 100 పట్టణ స్థానిక సంస్థల్లో నూతన పాలకవర్గాల ఐదేళ్ల పదవీకాలం ప్రారంభం కానుంది.

ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్‌లో

యూబీఐ జట్టు ఘన విజయం

శ్రీ ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ 2026

ఆర్డిటి మైదానంలో ఆకట్టుకుంటున్న ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ

అంకుశం స్పోర్ట్స్ అనంతపురం నవంబర్ 22:

ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ వేటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ (ఖీఎఖీ) ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ లీగ్ మ్యాచ్‌లలో భాగంగా ఆదివారం ఆర్డీటీ గ్రౌండ్-ూాలో జరిగిన మ్యాచ్‌లో - మిగతా2లో



శ్రీ విన్సెంట్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్



వంకాయ గుర్తుపై ఓటు వేసి అర్షియాను సర్పంచ్ గా గెలిపించండి.



పోరుమామిళ్ల, నవంబర్ 22(అంకుశం పత్రిక): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ అర్షియా విజయాన్ని కాంక్షిస్తూ, బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి డి.సి. గోవిందరెడ్డి మద్దతుతో... ఎన్నికల రథసారథి, యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని బంగ్లారోడ్డు, ఉద్దికట్ట,దమ్మనపల్లి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వంకాయ గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ గా షేక్ అర్షియాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా గత పదేళ్లుగా టీడీపీ అభ్యర్థి సర్పంచ్‌గా కొనసాగినా పోరుమామిళ్లలో అభివృద్ధి జరగలేదని గుర్తుచేశారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రహదారులు, తాగునీరు, వీధి దీపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వంకాయ గుర్తుపై ఓటువేసి షేక్ అర్షియాను సర్పంచ్‌గా గెలిపిస్తే పోరుమామిళ్లను మున్సిపాలిటీ స్థాయిలో అభివృద్ధి చేస్తాం అన్నారు. ప్రతి వార్డులో మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆదిత్య రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సీఎం భాష, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ఈశ్వరమ్మ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాజీవ్ భాష, సింగనమల వెంకటేశ్వర్లు, రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లి రవిచంద్ర రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, షేక్ మస్తాన్, హుస్సేన్ పీరా, పుల్లారెడ్డి, బ్రహ్మయ్య,గంగయ్య, చాపాటి సాయి నారాయణ రెడ్డి, సుబ్బాజీ,దాదాభాష, జబీబుల్లా, హస్సన్, శివయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

నాగూర్ హుసేన్ ముతకూరు బీ బీ లను సన్మానిస్తున్న పరిటాల శ్రీరామ్



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 22 తెలుగుదేశం పార్టీ కోసం ఎనలేని సేవలు అందించిన ధర్మవరం తెలుగుదేశం పార్టీ కి చెందిన పరిటాల వర్గం విధేయులు నాగూర్ హుసేన్, తెలుగు మహిళా నాయకురాలు ముతకూరు బీ బీ లను వెంకటాపురంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ధర్మవరం టీడీపీ నాయకులు కమతం కాటమయ్య యన్. ఫణికుమార్ మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్ అంబటి సనత్,శ్రీ శైలం పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నాం

తుది ఓటర్ల జాబితా ప్రచురణ డిసెంబర్ 22న

: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్



అంకుశం న్యూస్అనంతపురము, నవంబర్ 22 : – ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా నోటీసు దశ / క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం 2026 డిసెంబర్ 15 తేదీ వరకు పొడిగించినట్లు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వారి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. – అలాగే గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని 2026 డిసెంబర్ 22వ తేదీకి రీ-షెడ్యూల్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నా మాట విన్నారు..

బంగారం ధరలు తగ్గాయి: ప్రధాని మోదీ

బంగారం కొనుగోళ్లు తగ్గించాలంటూ తాను చేసిన విజ్ఞప్తికి దేశ ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించిందని ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు తన మాట విని కొనుగోళ్లు తగ్గించడంతో బంగారం ధరలు దిగివచ్చాయని, తద్వారా వారి డబ్బు ఆదా అయిందని ఆయన పేర్కొన్నారు. లఖ్‌నవూలోని గోమతీ నగర్‌లో శనివారం జరిగిన 5వ జాతీయ నైపుణ్య స్నాతకోత్సవంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఏడాది పాటు అవసరమైతే తప్ప బంగారం కొనవద్దని నేను దేశ ప్రజలను కోరాను. గతంలో తీవ్ర ఆహార కొరత ఏర్పడినప్పుడు, ఒక పూట భోజనం మానెయ్యాలని మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పిలుపునిచ్చారు. అప్పుడు ప్రజలు ఆయన మాట పాటించారు. నా దేశ ప్రజల స్వభావం ఇప్పటికీ అలాగే ఉంది. నాలాంటి సామాన్య వ్యక్తి చేసిన విజ్ఞప్తిని మన్నించి ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించారు. 'మోదీ గారూ, మీ మాట విని మా డబ్బు ఆదా చేసుకున్నాం' అని ఇప్పుడు ప్రజలు నాతో చెబుతున్నారు" అని వివరించారు.

ఫలించిన ప్రధాని పిలుపు

ఈ ఏడాది మే నెలలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు పెరగడంతో, దేశ విదేశీ మారక నిల్వలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన ఓ సభలో ప్రధాని మోదీ తొలిసారి ఈ విజ్ఞప్తి చేశారు. "జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఏడాది పాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలి" అని ప్రజలను కోరారు. ఇంధన వాడకాన్ని తగ్గించడం, వర్క్ ఫ్రమ్ హోమ్ పునరుద్ధరించడం వంటి పలు ఇతర విజ్ఞప్తులు కూడా ఆయన చేశారు. ప్రధాని పిలుపు తర్వాత బంగారం డిమాండ్, ధరల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది. గణాంకాల ప్రకారం, మే 9న 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర రూ. 15,250 ఉండగా, ప్రస్తుతం అది రూ. 12,523కు తగ్గింది. ప్రభుత్వ డేటా ప్రకారం, ఏప్రిల్-అక్టోబర్ మధ్య కాలంలో బంగారం దిగుమతులు దాదాపు 40 శాతం తగ్గి 24.78 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంలో దిగుమతుల విలువ 41.24 బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రపంచ స్వర్ణ మండలి (ఔశీతీశ్రీఽ +శీశ్రీఽ జశీబఅఱశ్రీ) నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో బంగారం డిమాండ్ 29 శాతం క్షీణించి 162 టన్నులకు పరిమితమైందని తెలిపింది. ప్రజలకు పిలుపునివ్వడంతో పాటు, ప్రభుత్వం కూడా మే నెలలో బంగారం, వెండిపై దిగుమతి సుంకాన్ని 6 శాతం నుంచి 15 శాతానికి పెంచింది.

ఏపీలో డిసెంబర్ పింఛన్లు ముందుగానే..

కారణం ఇదే!

-మొదటిపేజీ తరువాయి

నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీల్లోనే పూర్తి చేయాలని యంత్రాంగం నిర్ణయించింది.

రాష్ట్రంలో డిసెంబర్ 2వ తేదీన పంచాయతీ ఎన్నికల మూడో విడత పోలింగ్ జరగనుంది. ఆ సమయంలో క్షేత్రస్థాయి ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది అంతా పూర్తిగా ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉంటారు. దీనివల్ల పింఛన్ల పంపిణీలో ఎటువంటి జాప్యం లేదా ఆటంకాలు కలగకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ముందస్తు పంపిణీ నిర్ణయాన్ని తీసుకుంది. గతంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సమయంలోనూ నవంబర్ పింఛన్లను అక్టోబర్ 30వ తేదీనే అందజేసిన విషయాన్ని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

ఈ పింఛన్ల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.2,774 కోట్ల నిధులను విడుదల చేసింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 62 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి నగదు రూపంలో పింఛన్లను అందజేస్తారు. అలాగే, గత నెలలో వివిధ వ్యక్తిగత కారణాల వల్ల నవంబర్ పింఛన్ తీసుకోలేకపోయిన లబ్ధిదారులకు, ఈ నెల మొత్తంతో కలిపి ఒకేసారి రూ.8,000 అందజేయనున్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (మీూూా) కింద ఉన్న సుమారు 9.34 లక్షల మంది లబ్ధిదారులకు కేంద్ర వాటా నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి. వీరంతా తమ బ్యాంకు ఖాతాలకు ఎన్‌పీసీఐ (ఛీజ×) లింక్ అయిందో లేదో ఒకసారి సరిచూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కేంద్ర వాటా బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లగా, మిగిలిన మొత్తాన్ని సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదుగా అందిస్తారు. మరోవైపు, కొత్త పింఛన్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే, డిసెంబర్ నెలలోనే ఈ దరఖాస్తులపై ప్రత్యేక విచారణ జరపనున్నారు. నిర్దేశిత ఏడు దశల అర్హత ప్రమాణాల (సెవెన్ స్టెప్ వెరిఫికేషన్) ప్రకారం పూర్తిస్థాయిలో తనిఖీలు చేసిన తర్వాతే అర్హులను ఎంపిక చేస్తారు. ఈ నిబంధనలకు లోబడి ఎంపికైన అర్హులకు వచ్చే ఏడాది జనవరి నుంచి కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

భూ యజమానులకు శుభవార్త..

పోస్టులో ఇంటికే కొత్త అడంగల్

-మొదటిపేజీ తరువాయి

దరఖాస్తులు నమోదయ్యాయి. వీరికి సంబంధించిన సవరించిన అడంగల్ ప్రతులను నవంబర్ 26 నుంచి 30వ తేదీ లోపు పంపిణీ చేయనున్నారు.

తహసీల్దార్ ఆమోదం లభించినప్పటికీ, అడంగల్ ప్రతులు అందడంలో జాప్యం జరుగుతోందని 'ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్' (ఐవీఆర్ఎస్) ద్వారా అందిన ఫీడ్‌బ్యాక్‌లో 40 నుంచి 50 శాతం మంది యజమానులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది.

పంపిణీలో ఎలాంటి ఆటంకాలు ఎదురవ్వకుండా, మ్యుటేషన్ దరఖాస్తుల్లో శాశ్వత చిరునామాతో పాటు ప్రస్తుత సమాచార మార్పిడి (కరెస్పాండెన్స్) చిరునామాను కూడా తప్పనిసరిగా నమోదు చేయనున్నారు. ఈ నూతన విధానం ద్వారా రెవెన్యూ సేవల్లో వేగం,

ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ లో యూబీఐ జట్టు ఘన విజయం



-మొదటిపేజీ తరువాయి

యూబీఐ హీరోస్ జట్టు పంచాయతీరాజ్ ఎలెవన్ జట్టుపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ పంచాయతీరాజ్ ఎలెవన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. ఆ జట్టు తరఫున ఆసంద్ కుమార్ 36 పరుగులు, నరేష్ 28 పరుగులు, రాయుడు 17 పరుగులు, కెప్టెన్ వర్ల జైదీప్ టెండూల్కర్ 14 పరుగులు చేశారు. అనంతరం 139 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన యూబీఐ హీరోస్ జట్టు 16.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 139 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది. ఆ జట్టు బ్యాటర్లు అంజన్ 33 బంతుల్లో 35 పరుగులు, కేఆర్ఎల్ చౌదరి 31 బంతుల్లో 34 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. సాని 13, ప్రశాంత్ 11 పరుగులు చేశారు బౌలింగ్‌లో యూబీఐ హీరోస్ తరఫున ప్రదీప్ సింగ్, గుజ్జల అఖిల, రేవంత్ తలో రెండు వికెట్లు పడగొట్టి రాణించారు. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన యూబీఐ హీరోస్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. మ్యాచ్‌కు అంపైర్లుగా విజయ్, సుబ్బు వ్యవహరించగా, స్కోరర్లుగా రఘు నిర్వహించారు.

మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారితో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి సత్యకుమార్ యాదవ్

గోపిక ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతుండటం ఎంతో సంతోషంగా ఉంది...
--మంత్రి సత్యకుమార్ యాదవ్



అంకుశం న్యూస్ ధర్మవరం, నవంబర్ 22 రాప్తాడు పాఠశాలలో ఉన్మాది దాడికి గురై బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని గోపికతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఆదివారం ఫోన్‌లో మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రస్తుతం గోపిక వెంటిలేటర్ సహాయం లేకుండానే శ్వాస తీసుకుంటోందని, ఆహారం తీసుకుంటూ వైద్యుల సహాయంతో నడవడానికి ప్రయత్నిస్తోందని మంత్రి తెలిపారు. చిన్నారి మళ్లీ చిరునవ్వులు చిందిస్తుండటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతుండటం ఆశాజనకంగా ఉందన్నారు. తీవ్రమైన పరిస్థితుల్లోనూ ధైర్యంగా పోరాడుతున్న గోపిక సాహసం అభినందనీయమని, భవిష్యత్తులో ఆమె ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు విశేషంగా కృషి చేసిన మణిపాల్ ఆస్పత్రి వైద్యులు, వైద్య సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గోపిక పూర్తిగా కోలుకునే వరకు మాత్రమే కాకుండా, ఆ తర్వాత కూడా ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా ఇచ్చారు.

తిరుమలలో నవంబర్ 24న కార్తీక పర్వ దీపోత్సవం

కార్తీక పౌర్ణమి గరుడ సేవ రద్దు



అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 22 తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబర్ 24వ తేదీన సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

పౌర్ణమి గరుడ సేవ రద్దు:

ప్రతి నెలా టీటీడీ పౌర్ణమినాడు

నిర్వహించే గరుడ సేవను ఈ సందర్భంగా రద్దు చేసింది. అదే విధంగా కార్తీక దీపోత్సవం కారణంగా సహస్ర దీపాలంకరణ సేవను కూడా ఆ రోజు రద్దు చేసింది.

రూ.10 లక్షల లంచం కేసులో దొరికిన అధికారి..

ఇంట్లో నోట్ల కట్టలు, బంగారు బిస్కెట్లు!



హర్యానాలో సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (సీజీఎస్‌టీ) సూపరింటెండెంట్ లంచం కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రూ.10 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి లువ్‌కుమార్ ఇంట్లో సీబీఐ అధికారులు జరిపిన సోదాల్లో ఏకంగా రూ.1.86 కోట్ల విలువైన నగదు, బంగారం, వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన అవినీతి నిరోధక శాఖ అధికారులనే విస్మయానికి గురిచేసింది. వివరాల్లోకి వెళితే.. పంచకులలోని లువ్‌కుమార్ నివాసంలో సీబీఐ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో రూ.24.29 లక్షల భారత కరెన్సీ, రూ.15.65 లక్షల విలువైన విదేశీ కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయి. వీటితో పాటు సుమారు రూ.1.46 కోట్ల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, బిస్కెట్లను అధికారులు గుర్తించారు. మొత్తం మీద స్వాధీనం చేసుకున్న సొమ్ము విలువ రూ.1.86 కోట్లుగా తేలింది. ఇవే కాకుండా, ఆరు బ్యాంకు ఖాతాల వివరాలు, వివిధ పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు, పలు స్థిరాస్తుల డాక్యుమెంట్లను కూడా సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు, అతని కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న వాహనాల రికార్డులను కూడా పరిశీలిస్తున్నారు. పంచకులలోని సెక్టార్ 25లో విధులు నిర్వర్తిస్తున్న లువ్‌కుమార్, ఓ వ్యాపారి నుంచి లంచం డిమాండ్ చేయడంతో ఈ వ్యవహారం బయటపడింది. తన సంస్థకు సంబంధించిన జీఎస్టీ కేసులో అనుకూలంగా వ్యవహరించాలని, భారీ జరిమానాలు విధించకుండా ఉండాలని సూపరింటెండెంట్ లువ్‌కుమార్ రూ.50 లక్షలు లంచం డిమాండ్ చేసినట్లు బాధితుడు సీబీఐకి ఫిర్యాదు చేశాడు. సీబీఐ ప్రతినిధి బీనా యాదవ్ కథనం ప్రకారం.. చర్చల అనంతరం మొదట లంచం మొత్తాన్ని రూ.20 లక్షలకు తగ్గించారు. అయితే ఆ తర్వాత నిందితుడు తన డిమాండ్‌ను రూ.25 లక్షలకు పెంచి, మొదటి విడతగా రూ.10 లక్షలు ఇవ్వాలని కోరాడు. దీంతో సీబీఐ అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్ని, గురువారం నాడు వ్యాపారి నుంచి రూ.10 లక్షలు లంచం తీసుకుంటుండగా లువ్‌కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్ట్ అనంతరం ఆయన నివాసంలో సోదాలు చేయగా భారీగా అక్రమాస్తులు బయటపడటంతో అధికారులు లోతైన దర్యాప్తు చేపట్టారు.

పరిటాల సునీత, జడ్పీ చైర్మన్ శ్రీరామ్ ను కలిసిన నూతన ప్రజా ప్రతినిధులు

అనంతపురం జడ్పీ చైర్మన్ గంజే నాగరాజు మర్యాదపూర్వక భేటి

ఏకగ్రీవమైన నసనకోట సర్పంచ్, ఉప సర్పంచ్, 12మంది వార్డు సభ్యులకు అభినందనలు







అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 22ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాప్తాడు నియోజకవర్గం లో వివిధ ప్రాంతాల్లోస్థానిక సంస్థల ఎన్నికలలో ఘనవిజయం సాధించిన నూతన ప్రజాప్రతినిధుల రాకతో రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల నివాసం సందడిగా మారింది. అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన గంజే నాగరాజు వెంకటాపురం నివాసంలో శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మరియు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి శ్రీ పరిటాల శ్రీరామ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు అనంతపురం జిల్లా ఏ.డీ.సీ.సీ. బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు తదితర ముఖ్య నేతలు ఉన్నారు. నూతన జడ్పీ చైర్మన్ గంజే నాగరాజుని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

ఏకగ్రీవమైన నసనకోట పంచాయతీ పాలకవర్గానికి ఘన సత్కారం

రామగిరి మండలం నసనకోట గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, 12 వార్డు మెంబర్ల స్థానాలు ఏకగ్రీవం కావడంతో ఆ గ్రామ పాలకవర్గ సభ్యులు వెంకటాపురంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బంగి షణ్ముఖ, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బోయ లక్ష్మీదేవి మరియు 10మంది వార్డు సభ్యులు, ఎంపీటీసీతో వారు సమావేశమయ్యారు. ఏకగ్రీవ ఎన్నికతో గ్రామ ఐక్యతను చాటిన నసనకోట గ్రామస్తులను, నూతన పాలకవర్గాన్ని అభినందించి శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 'అత్త కార్పొరేటర్ -- కోడలు జడ్పీటీసీ

స్థానిక సంస్థల పదవులకు ఎన్నికైన ఒకే కుటుంబానికి చెందిన అత్తాకోడళ్లు వెంకటాపురం నివాసంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతపురం నగరపాలక సంస్థ 33వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా గుండ్లమడుగు నారాయణమ్మ ఘన విజయం సాధించగా.. ఆమె కోడలు రాప్తాడు మండల జడ్పీటీసీగా గుండ్లమడుగు జయలక్ష్మి కూడా విజయం సాధించారు. వీరితో పాటు రాప్తాడు ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఎన్నికైన శివ పరిటాల సునీత, శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే కుటుంబం నుంచి అత్త కార్పొరేటర్‌గా, కోడలు జడ్పీటీసీగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డులు మరియు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నూతన ప్రజాప్రతినిధులందరికీ వారు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఆచార్య డాక్టర్ కె. సుధాకర్ బాబు





అంకుశం న్యూస్అనంతపురము, నవంబర్ 22 : "ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్" పాలకమండలి సభ్యుడిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్, పర్యావరణవేత్త, రసాయన శాస్త్రవేత్త ఆచార్య కె. సుధాకర్ బాబు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడం, పరిశోధనలను ప్రోత్సహించడం, ప్రజలకు శాస్త్రీయ విషయాలు అందుబాటులోకి తీసుకురావడం కోసం ఏర్పాటైన సంస్థ "ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్". ఆచార్య సుధాకర్ బాబు అకాడమీ ఫెలో సభ్యుడిగా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విస్తృత సేవలందించారు. విజయవాడ సిద్ధార్థ కళాశాలలో ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. అకాడమీలో 14 మంది నిపుణులు సభ్యులుగా వుంటూ శాస్త్రీయ అవగాహన, శాస్త్రీయ పరిశోధనపై వివిధ స్థాయిలో సదస్సులు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు.అకాడమీ సభ్యుడిగా ఎంపికైన ఆచార్య సుధాకర్ బాబును పలువురు శాస్త్రవేత్తలు అభినందించారు. పలువురు ప్రత్యేకంగా సత్కరించారు. సామాన్య ప్రజల్లో అవగాహన పెంపొందించటానికి కృషి చేస్తామని అకాడమీలో ఎంపికైన ప్రసిద్ధ శాస్త్రవేత్తలు, పరిశోధకులు తెలియజేశారు. ఎ.పి. అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధ్యక్షుడిగా ఆచార్య దయానంద, కార్యదర్శిగా ఆచార్య బసవేశ్వరరావు ఎంపికయ్యారు. ఈ అకాడమీలో నిపుణులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులు పాలక మండలి సభ్యులుగా ఎంపికయ్యారు. రసాయన శాస్త్ర పరిశోధనలు, బోధనలో ఆచార్య సుధాకర్ బాబు విస్తృత సేవలందించిన గాను, అకాడమీ ఫెలో సభ్యుడిగా విశేష కృషి చేసినందుకు గాను, పాలక మండలి సభ్యుడిగా ఎంపికైన సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందించారు.

పుట్టపర్తి లోడిసెంబర్ 3 వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాయిదా

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



అంకుశం న్యూస్ పుట్టపర్తి,నవంబర్ 22: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్ – ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపై అర్జీదారులు తమ అభిప్రాయాలు మరియు స్పందనను క్యూఆర్ కోడ్ ద్వారా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పీజీఆర్ఎస్ నిర్వహణలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు ప్రజా సంతృప్తిని నిరంతరం సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. జిల్లా మరియు మండల స్థాయిలోని అన్ని పీజీఆర్ఎస్ కేంద్రాల వద్ద, అలాగే వివిధ శాఖల అర్జీలు, సర్వేలు మరియు దరఖాస్తు స్వీకరణ కౌంటర్ల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించేలా క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ సేవలు పొందిన వెంటనే అర్జీదారులు తమ మొబైల్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, సేవల తీరుపై నేరుగా ఫీడ్‌బ్యాక్ సమర్పించవచ్చు. దరఖాస్తుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రజలు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డిసెంబర్ 3 వరకు పుట్టపర్తి రెవెన్యూ భవన్‌లో నిర్వహించాల్సిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం జరగదని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదివారం ప్రకటనలో స్పష్టం చేశారు.

23 న ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పరిసే సుధాకర్ ప్రమాణ స్వీకారం!



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 22 ధర్మవరం మున్సిపల్ చైర్మన్ గా నూతనముగా కూటమి పరిపాలన లో తొలి సారిగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ గా చేనేత వర్గానికి చెందిన పరిసే సుధాకర్ సోమవారం ధర్మవరం మున్సిపల్ కార్యాలయం లో ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమం నకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిధి గా హాజరు కానున్నారు. 48 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం అనంతరం వైస్ చైర్మన్ ను ఎన్నుకుంటారు. ఈ కార్యక్రమం నకు ధర్మవరం కూటమి నాయకులు టీడీపీ బీజేపీ జనసేన హాజరు అవుతారు.టీడీపీ నాయకులు ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జి జిల్లా పరిషత్ చైర్మన్ పరిటాల శ్రీరామ్ ను కూడా ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నకు ఆహ్వానిశీచారు.

తుది ఓటర్ల జాబితా ప్రచురణ డిసెంబర్ 22న

: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్

అంకుశం న్యూస్అనంతపురము, నవంబర్ 22 : – ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా నోటీసు దశ / క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల పరిష్కారం 2026 డిసెంబర్ 15 తేదీ వరకు పొడిగించినట్లు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి వారి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.– అలాగే గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని 2026 డిసెంబర్ 22వ తేదీకి రీ–షెడ్యూల్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నవంబర్ 26, 29 మరియు డిసెంబర్ 2 తేదీల్లో గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోవాణిజ్య సంస్థల ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు

అంకుశం న్యూస్అనంతపురము, నవంబర్ 22 : – ఆంధ్రప్రదేశ్ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం, 1988 ప్రకారం నవంబర్ 26 (గురువారం), నవంబర్ 29 (ఆదివారం) మరియు డిసెంబర్ 2 (బుధవారం) తేదీలలో గ్రామ పంచాయతీల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవులకు సాధారణ ఎన్నికలు నిర్వహించనున్న అనంతపురము జిల్లాలోని ప్రాంతాల్లో ఉన్న దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు ఆయా పోలింగ్ రోజుల్లో వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు జిల్లా ఉప కార్మిక కమిషనర్ జి. లక్ష్మీ నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు.లిఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ కమిషనర్, విజయవాడ (శ్రీ గంధం చంద్రుడు, ఐ.ఏ.ఎస్) వారు జారీ చేసిన ఉత్తర్వుల (ప్రొసీడింగ్స్ నెం. 1/3507985/2026) ప్రకారం, ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని సంబంధిత దుకాణాలు, వాణిజ్య సంస్థల యాజమాన్యాలు తమ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా వేతనంతో కూడిన సెలవు కల్పించాలని తెలిపారు.లిఉద్యోగులు, కార్మికులు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు యాజమాన్యాలు సహకరించాలని సూచించారు.

మెడికల్ అండ్ హెల్త్ జట్టు ఘన విజయం



అంకుశం స్పోర్ట్స్ అనంతపురం నవంబర్ 22: ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం ఆర్డిటి క్రీడామైదానంలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో మెడికల్ అండ్ హెల్త్ జట్టు ఏపీఎస్ఆర్టీసీ అనంతపురం జట్టుపై 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచిన ఏపీఎస్ఆర్టీసీ అనంతపురం జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన మెడికల్ అండ్ హెల్త్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. ఆ జట్టులో రామదుర్గం మురళి 35 బంతుల్లో 40 పరుగులు, అలెక్స్ సుమంత్ 20 పరుగులు, రాహుల్ నాయక్ 19 పరుగులు సాధించారు. అనంతరం 135 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్టీసీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 115 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఎం.జె. హుస్సేన్ 65 బంతుల్లో 50 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఫణి 22 పరుగులు సాధించాడు. బౌలింగ్‌లో మెడికల్ అండ్ హెల్త్ జట్టు తరఫున రామదుర్గం మురళి 13 పరుగులిచ్చి 3 వికెట్లు, రాహుల్ నాయక్ 24 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో మెడికల్ అండ్ హెల్త్ జట్టు 19 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది.

పిసి.ప్యాపిలి సర్పంచ్ అభ్యర్థిగా సీఎం.గోవిందు నామినేషన్ దాఖలు



అంకుశం న్యూస్ వజ్రకరూర్ నవంబర్ 22 : వజ్రకరూరు మండల పరిధిలోని పీసీ ప్యాపిలి సర్పంచ్ అభ్యర్థిగా సీఎం గోవిందు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై వెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సీఎం గోవిందు మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామపంచాయతీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆశీస్సులతో పాటు మండల కన్వీనర్ గోనుగుంట్ల నాగేంద్ర,పార్టీ సీనియర్ నాయకులు జయన్న,మాజీ ఎంపీటీసీ నాగన్న,స్థానిక టిడిపి నాయకుల సహకారంతో విజయం సాధించే విధంగా కృషి చేసి గ్రామాభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానాని తెలిపారు.

గంజికుంట సర్పంచ్ అభ్యర్థిగా గడ్డం ఎస్తేరమ్మ నామినేషన్ దాఖలు



అంకుశం న్యూస్ వజ్రకరూర్ నవంబర్ 22 : వజ్రకరూరు మండల పరిధిలోని గంజికుంట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి బలపర్చిన గడ్డం ఎస్తేరమ్మ ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు.నా ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ధర్మవరం మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరు



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 22 ధర్మవరం పట్టణ మున్సిపల్ పాలనలో నూతన అధ్యాయానికి నాంది పలుకుతూ సోమవారం ఉదయం ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్న మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ హాజరుకానున్నారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు మౌలిక సదుపాయాల మెరుగుదలకు అంకితభావంతో పనిచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది.

పరిటాల సునీత, జడ్పీ ఛైర్మన్ శ్రీరామ్ ను కలిసిన నూతన ప్రజా ప్రతినిధులు







అనంతపురం జడ్పీ చైర్మన్ గంజే నాగరాజు మర్యాదపూర్వక భేటి

ఏకగ్రీవమైన నసనకోట సర్పంచ్, ఉప సర్పంచ్, 12మంది వార్డు సభ్యులకు అభినందనలు

అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 22ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాప్తాడు నియోజకవర్గం లో వివిధ ప్రాంతాల్లోస్థానిక సంస్థల ఎన్నికలలో ఘనవిజయం సాధించిన నూతన ప్రజాప్రతినిధుల రాకతో రామగిరి మండలం వెంకటాపురంలోని పరిటాల నివాసం సందడిగా మారింది. అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన గంజే నాగరాజు వెంకటాపురం నివాసంలో శ్రీ సత్యసాయి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మరియు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి శ్రీ పరిటాల శ్రీరామ్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు అనంతపురం జిల్లా ఏ.డీ.సీ.సీ. బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు తదితర ముఖ్య నేతలు ఉన్నారు. నూతన జడ్పీ చైర్మన్ గంజే నాగరాజుని ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉమ్మడి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

ఏకగ్రీవమైన నసనకోట పంచాయతీ పాలకవర్గానికి ఘన సత్కారం


రామగిరి మండలం నసనకోట గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, 12 వార్డు మెంబర్ల స్థానాలు ఏకగ్రీవం కావడంతో ఆ గ్రామ పాలకవర్గ సభ్యులు వెంకటాపురంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బంగి షణ్ముఖ, ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బోయ లక్ష్మీదేవి మరియు 10మంది వార్డు సభ్యులు, ఎంపీటీసీతో వారు సమావేశమయ్యారు. ఏకగ్రీవ ఎన్నికతో గ్రామ ఐక్యతను చాటిన నసనకోట గ్రామస్తులను, నూతన పాలకవర్గాన్ని అభినందించి శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 'అత్త కార్పొరేటర్ -- కోడలు జడ్పీటీసీ

స్థానిక సంస్థల పదవులకు ఎన్నికైన ఒకే కుటుంబానికి చెందిన అత్తాకోడళ్లు వెంకటాపురం నివాసంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతపురం నగరపాలక సంస్థ 33వ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా గుండ్లమడుగు నారాయణమ్మ ఘన విజయం సాధించగా.. ఆమె కోడలు రాప్తాడు మండల జడ్పీటీసీగా గుండ్లమడుగు జయలక్ష్మి కూడా విజయం సాధించారు. వీరితో పాటు రాప్తాడు ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఎన్నికైన శివ పరిటాల సునీత, శ్రీరామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఒకే కుటుంబం నుంచి అత్త కార్పొరేటర్‌గా, కోడలు జడ్పీటీసీగా ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వార్డులు మరియు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నూతన ప్రజాప్రతినిధులందరికీ వారు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీస్సులు

కళ్యాణి -- గుణశేఖర్ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ పామిడి శమంతకమణి, బలుపునూరు అశోక్ కుమార్



బుక్కరాయసముద్రం, అంకుశం న్యూస్ నవంబర్ 22 టీడీపీ మాజీ కన్వీనర్, మాజీ సర్పంచ్ అవ్వారి అశోక్ కుమార్ కుమార్తె వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్సీ పామిడి శమంతకమణి, బలుపనూరు అశోక్ కుమార్ మాజీ ఎమ్మెల్యే యామిని బాల హాజరై నూతన వధూవరులు చిరంజీవి కళ్యాణి, చిరంజీవి గుణశేఖర్‌లను ఆత్మీయంగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో టిడిపి వైకాపా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కప్పు,సాసర్ గుర్తుపై ఓటు వేసి సునీహను గెలిపించండి

- నల్లేరు విశ్వనాథ రెడ్డి ప్రచార జోరు!





పోరుమామిళ్ల, నవంబర్ 22(అంకుశం పత్రిక): మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహా విజయమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఆదివారం బలిజ కోట, ముస్లిం కోట లో విస్తృతంగా పర్యటించారు. ప్రచారంలో భాగంగా స్థానికులతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ సునీహకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. పోరుమామిళ్లలో అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే నాయకత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ప్రతి వీధిలోనూ పార్టీ శ్రేణుల ఉత్సాహం, ప్రజలతో నాయకుల ఆత్మీయ పలకరింపులతో ప్రచారం కొనసాగింది. కప్పు, సాసర్ చూపిస్తూ ఈ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో సునీహను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అనంతలో ఎన్నికలు ముగిసేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, కార్యక్రమం రద్దు..

- : ఈ నేపథ్యంలో ప్రజలు ఆన్ లైన్ లో ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చు..

- : పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 22 : - అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోస్థానిక సంస్థల ఎన్నికలు ముగిసేవరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం రద్దు చేయడం జరగగా, పిజిఆర్ఎస్ రద్దు అయిన కారణంగా ప్రజలు ఆన్ లైన్ లో ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవచ్చని, మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓ వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవచ్చన్నారు. - అలాగే 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడానికి మరియు ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి అవకాశం అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తిచేశారు.లిపి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు.లిఅర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదుల పరిష్కారంపై తమ అభిప్రాయాలను తెలియజేయడం పూర్తిగా పౌరుల స్వచ్ఛంద నిర్ణయం అని అన్నారు.

పుట్టపర్తిలో గవర్నర్ అబ్దుల్ నజీర్ కువీడ్కోలు





అంకుశం న్యూస్ పుట్టపర్తి నవంబర్ 22 భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతోత్సవం మరియు శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 45వ స్నాతకోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మధ్యాహ్నం 2:35 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు.2:45 గంటలకు అక్కడి నుండి ఆయన ప్రత్యేక విమానంలో తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో గవర్నర్ గారికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్, అదనపు ఎస్పి అంకిత సురన, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ తదితరులు ఘనంగా వీడ్కోలు పలికారు. వీరితో పాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు మరియు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు గవర్నర్ గారికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

ప్రచారం జోరు కార్యకర్తల్లో నూతన ఉత్తేజం

ప్రజల్లోకి దూసుకెళ్తున్న హిమబిందు

ప్రజల నుంచి అనూహ్య స్పందన



బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ నవంబర్ 22 తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ సతీమణి హిమబిందు బుక్కరాయసముద్రం సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. రోజురోజుకు ప్రచారాన్ని వేగం పెంచారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన హిమబిందు కు లభిస్తోంది. బుక్కరాయసముద్రం పంచాయతీలో 22 వేల ఓట్లు ఉన్నాయి. గత ఐదు రోజుల నుంచి లక్ష్మీనారాయణ ప్రతి దినం ప్రచారంలో ముందంజలో ఉన్నాడు. గతంలో లక్ష్మీనారాయణ సర్పంచిగా పనిచేశారు బుక్కరాయ సముద్రం కాలనీల్లో ప్రజలు స్వచ్ఛందంగా ప్రచారంలోకి వస్తున్నారు. మంచి అభ్యర్థిని గెలిపించుకుందాం పంచాయతీని అభివృద్ధి పరుచుకుందాం అనే నినాదంతో ఓటర్లకు నాయకులు తెలుపుతున్నారు. 29న జరుగు పోలింగ్ లో పంచాయతీలో ఎన్నడూ లేని మెజార్టీని హిమబిందు కు ప్రజలు అందిస్తారని పలువురు నిపుణులు తెలుపుతున్నారు.

తిరుపతి ఎస్వీ గోశాలను సందర్శించిన పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ

- సాహివాల్ జాతి ఆవుల ద్వారా స్వచ్ఛమైన పాలు, నెయ్యి, పెరుగు ఉత్పత్తి

- శ్రీవారి, శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయాల అవసరాలకు స్వచ్ఛమైన పాడి ఉత్పత్తులు

- ఎస్వీ గోశాల నిర్వహణ, పరిశుభ్రత, ఆధునిక సౌకర్యాలపై కమిటీ సంతృప్తి



అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 22 తిరుపతి ఎస్వీ గోశాలను కేంద్ర సహాయ మంత్రి ఎస్.పి. సింగ్ బఘేల్ నేతృత్వంలోని పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ (పశుసంవర్ధక శాఖ) శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా తిరుపతిలో నిర్వహించిన కన్సల్టేటివ్ కమిటీ సమావేశం అనంతరం గౌ.సహాయ మంత్రి గోశాలను పరిశీలించారు. భారత ప్రభుత్వ రాష్ట్రీయ గోకుల్ మిషన్ (=+వీ) పథకం కింద నిర్వహిస్తున్న ఈ గోశాలలో ఏర్పాటు చేసిన విశాలమైన, శాస్త్రీయ పద్ధతిలో నిర్మించిన షెడ్లు, పశువుల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, నాణ్యమైన దాణా సరఫరా, నిర్వహణ విధానాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ గోశాలలో ప్రధానంగా స్వదేశీ సాహివాల్ జాతి ఆవులను పెంచుతున్నట్లు తెలిపారు. వీటి నుంచి లభించే స్వచ్ఛమైన పాలు, పెరుగు తదితర పాడి ఉత్పత్తులను తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంతో పాటు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ అవసరాలకు వినియోగించడం విశేషమన్నారు. పూజలు, అభిషేకాలకు అవసరమైన పాడి ఉత్పత్తులను నాణ్యత, స్వచ్ఛతతో అందించేందుకు ఈ గోశాల ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. గతంలో తాము సందర్శించిన సాధారణ గోశాలలతో పోలిస్తే, ఈ ఎస్వీ గోశాల ఆధునిక సౌకర్యాలతో, శాస్త్రీయ పద్ధతుల్లో రూపుదిద్దుకోవడం అభినందనీయమని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఎస్ వి గోశాల దేశానికే ఆదర్శవంతమైన గోశాలగా అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంపీఈటెల రాజేందర్, ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవిఎన్ శివకుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

శబరిమల పాదయాత్ర భక్తులకు అన్నదానం

హైదరాబాద్ నుంచి శబరిమలకు పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తులు





అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 22 సువర్ణభూమి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వామి భక్తులకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం నగరంలోని శ్రీనగర్ 80 అడుగుల రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ నుంచి సుదూర ప్రాంతమైన శబరిమలకు కఠిన నియమాలతో పాదయాత్ర చేపట్టిన సువర్ణభూమి బృందం అయ్యప్ప స్వాములను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అంత దూరం పాదయాత్రగా వెళ్లడం సామాన్యమైన విషయం కాదని, ఆ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాల వల్లే ఇది సాధ్యమవుతుందని కొనియాడారు. అనంతరం పాదయాత్ర బృందంతో పాటు ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. పాదయాత్ర ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా సాగాలని, స్వామివారి దర్శనం దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షిస్తూ భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తుల శరణుఘోషతో ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సువర్ణభూమి పాదయాత్ర బృందం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.